www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 24 | నవంబర్ | 2024
పేజీలు 8

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి



-ధాన్యం నగదు సకాలంలో అందేలా చర్యలు
ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

2 లో


# బంధీ అవుతున్న.. బాల్యం..!



బాల్యం ఓ మధుర జ్ఞాపకం. బాదర బంధీలేని జీవితం ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా గడిచిపోయింది, ఇదంతా ఒకప్పడు. ఇప్పడు బాల్యం నాలుగు గోడల మధ్య బంధీ అవుతుంది. మారిన జీవన పద్ధతులు అప్పడే ఏదో సాధించేయాలన్న ఆశలు బాల్యాన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. ఒకప్పడు ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు వస్తే ఓపిక ఉన్నంత వరకు ఆటలే. ఉమ్మడి కుటుంబాలు ఆ రోజుల్లో ఉండడం వల్ల ప్రతి ఇంట్లోనూ పది మంది పిల్లలకు తక్కువ ఉండేవారు కాదు. వరుసతో కూడిన పిలుపులు, అప్యాయతలు, చిల్లర పోట్లాటలు అప్పట్లో సహజం కానీ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఉమ్మడి కుటుంబాలు దాదాపు కనుమరుగయ్యాయి. ఒకరు లేక ఇద్దరు పిల్లలు అనే భావన పెరగడంతో ఏ ఇంట్లో చూసిన పిల్లల సందడి లేదు. కుటుంబాలలో వచ్చిన మార్పులతో పాటు విద్యాభ్యాసం, విద్యాలయాల్లోను పెను మార్పులు చోటు చేసుకున్నాయి. కార్పొరేట్ సంస్కృతిలో ఇల్లు, బడి తప్ప మరో వైపు తలెత్తి చూసే పరిస్థితి లేదు.

-ప్రజాపక్షం/ఖమ్మం





- నాలుగు గోడల మధ్యే ప్రపంచం
- సెల్‌ఫోన్, టివిలే స్నేహితులు
- ఆటపాటలకు దూరం
- తగ్గిపోతున్న శారీరక ధృడత్వం

2 లో

# ప్రభుత్వ పథకాలు పేదల దరిచేరాలి



- అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- డిసెంబర్ నాటికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి
- చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనాలి
- మంత్రి పొంగులేటి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్క పేదవారి దరి చేరాలని, ఇందుకు కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం స్థానిక కేకే ఫంక్షన్ హాల్లో నియోజక వర్గ స్థాయి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వ ఆలోచనను ఆలచరణలో పెట్టి గిరిజన కుటుంబాలు, గిరిజన రైతులకు, గిరిజన గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేకశ్రద్ధతో పనిచేయాలని, అలాంటప్పుడే పేదలకు చెందాల్సిన అన్ని పథకాలు వారి దరి చేరతాయన్నారు. గిరిజన గ్రామాల్లో బిటి రోడ్లు, చెక్‌డ్యాంలు, విద్యుత్ స్తంభాలు, గిరిజన రైతులకు త్రిఫేస్

మిగతా 2లో..

# ఈ చిందులు దేనికి సంకేతం..?



-ఎన్‌కౌంటర్ తర్వాత చిందేసిన పోలీసులు
-సోషల్ మీడియాలో విస్తృత చర్చ

**ప్రజాపక్షం/ఖమ్మం:** సంతోషం కలిగినప్పుడు సంబరంలో చిందేస్తాం. ప్రత్యర్థిపై విజయం సాధించడం ఒక రకంగా సంబురమే. ఏదో ఓ మార్గంలో శత్రువును హత మారిస్తే సంబురమా...? ప్రజల కోసం పనిచేస్తున్న పది మందిని ఎన్‌కౌంటర్ పేరిట హతమార్చిన పోలీసులు చిందేస్తే విస్తృత చర్చ సాగుతుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కుంట సమీపంలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల జాడ తెలుసుకున్న పోలీస్ బలగాలు వలపన్ని పది మంది మావోయిస్టులను శుక్రవారం హతమార్చారు. పది మంది మావోయిస్టులు మరణించారని తెలియగానే పోలీసులు చేసిన డ్యాన్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. దండకారుణ్యంలో ఎన్‌కౌంటర్ల పేర జరుగుతున్న నరమేధంపై

మిగతా 2లో..

# బంధీ అవుతున్న బాల్యం..!

**ప్రజాపక్షం/ఖమ్మం :** బాల్యం ఓ మధుర జ్ఞాపకం. బాదర బంధీలేని జీవితం ఆటపాటలతో ఎంతో ఉల్లాసంగా గడిచిపోయింది, ఇదంతా ఒకప్పుడు. ఇప్పుడు బాల్యం నాలుగు గోడల మధ్య బంధీ అవుతుంది. మారిన జీవన పద్ధతులు అప్పుడే ఏదో సాధించేయాలన్న ఆశలు బాల్యాన్ని తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నాయి. ఒకప్పుడు ఉదయం పాఠశాలకు వెళ్లి సాయంత్రం నాలుగు గంటలకు బయటకు వస్తే ఓపిక ఉన్నంత వరకు ఆటలే. ఉమ్మడి కుటుంబాలు ఆ రోజుల్లో ఉండడం వల్ల ప్రతి ఇంట్లోనూ పది మంది పిల్లలకు తక్కువ ఉండేవారు కాదు. వరుసతో కూడిన పిలుపులు, అప్యాయతలు, చిల్లర పోట్లాటలు అప్పట్లో సహజం కానీ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయి. ఉమ్మడి కుటుంబాలు దాదాపు కనుమరుగయ్యాయి. ఒకరు లేక ఇద్దరు పిల్లలు అనే భావన పెరగడంతో ఏ ఇంట్లో చూసిన పిల్లల సందడి లేదు. కుటుంబాలలో వచ్చిన మార్పులతో పాటు విద్యాభ్యాసం, విద్యాలయాల్లోను పెను మార్పులు చోటు చేసుకున్నాయి. కార్పొరేట్ సంస్కృతిలో ఇల్లు, బడి తప్ప మరో వైపు తలెత్తి చూసే పరిస్థితి లేదు. సుదూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లే పిల్లల పరిస్థితి మరి ఘోరం. ఉదయం రెండు గంటలు, సాయంత్రం రెండు గంటలు బస్సుల్లోనే. పాఠశాలలకు ఆట స్థలాలు లేవు. ఆటలాడితే పిల్లలు చెడిపోతారన్న భావన తల్లిదండ్రుల్లో ఏర్పడి క్రమేపి పెరుగుతుంది. ఆటపాటలు లేక పిల్లలు శారీరక దారుఢ్యంతో ఎదగడం లేదు. మెదడుకు తప్ప శరీరానికి పని లేకపోవడంతో ఎదుగుదల లోపం, ఇతర ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. గతంలో మాదిరి ఉత్సాహంగా ఆటల్లో, పాటల్లో పాల్గొనే పరిస్థితి లేదు. సెలవుల్లో లేదా దైనందిన జీవితంలో కాస్త సమయం దొరికిన ఆడుకుందాం, కలసి తిరుగుదాం అన్న భావన ఇప్పటి పిల్లల్లో కలగడం లేదు. సమయం దొరికితే చాలు టివికి అతుక్కుపోవడం కాదంటే సెల్ ఫోన్ చూడడం ఇప్పుడు ఒక అలవాటుగా మారింది. సెల్‌ఫోన్‌తోనే పిల్లలు కాలం గడుపుతున్నారు.



దీని వల్ల ఇప్పుడు 10ఏళ్ల లోపే కళ్లజోడు అవసరం అవుతుంది. మొత్తంగా బాల్యం ఒంటరి అవుతుంది. ఇది భవిష్యత్తు సమాజానికి పెనుప్రమాదంగా మారనుంది. నాలుగు గోడల మధ్య సెల్‌ఫోన్, టివిలతో, తరగతి గదుల్లో బోధన మధ్య గడుపుతూ బాలలు బంధీ అవుతున్నారు. పాఠశాలల నిర్వహకులలోనూ, తల్లిదండ్రుల్లోనూ మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. విద్యా బోధనతో పాటు క్రీడా, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంది. కొన్ని పాఠశాలలు బహుళ అంతస్తుల భవనాలలో నిర్వహించడం, కనీస ఆట స్థలాలు లేకపోవడం విధితమే. తల్లిదండ్రులు సైతం చిన్నప్పటి నుంచి ఏదో జరగాలని ఆశించి పిల్లలపై చదువు చదువు అని ఒత్తిడి పెంచి మానసిక ఇబ్బందులకు గురి చేయడం ద్వారా వారి భవిష్యత్తును చిదిమేస్తున్నారు. బంధీ అవుతున్న బాల్యంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్వేచ్ఛాయుత వాతావరణంలో పిల్లలు పెరిగేవిధంగా ఇంట్లోనూ, పాఠశాలల్లోనూ చర్యలు తీసుకోవాలి. లేకపోతే భవిష్యత్తు సమాజం మనం మనది అనే తత్వాన్ని కోల్పోతుంది.

# ప్రభుత్వ పథకాలు పేదల దరిచేరాలి

(మొదటిపేజీ తరువాయి)



విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా సరఫరా అయ్యే మంచినీరు, ఆరోగ్య శాఖ ద్వారా పేద ప్రజలకు అందే వైద్యం తదితర విషయాల్లో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా చూడాలన్నారు. పంచాయితీ రాజ్ ద్వారా చేపట్టిన బిడి రోడ్లను నియోజకవర్గ వ్యాప్తంగా వీలైనంత త్వరగా పూర్తి చేయాలని, ఇంకా మొదలు పెట్టని పనులను ప్రారంభించాలన్నా రు. భద్రాచలంలో డంపింగ్ యార్డు పూర్తయినందున సంబంధించిన మిషనరీ అమర్చి 15 రోజుల్లో అందుబాటులోనికి తేవాలన్నారు. మారుమూల గిరిజన గ్రామాల్లో ఐటిడిఏ ఇంజనీరింగ్ విభాగం ద్వారా చేపట్టిన పనులు పూర్తి చేయాలని, అటవి అనుమతుల అడ్డంకులుంటే జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ప్రభు త్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి థకం క్రింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇవ్వాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా త్రిఫేస్ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, లో ఓల్టేజ్ సమస్య ఉన్న గ్రామాల్లో అదనంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలన్నారు. భద్రాచలం, పర్ణశాలల ఆర్‌డబ్ల్యూఎస్ మిషన్ భగీరథ నీళ్లు సరిగా సరఫరా కావడం లేదని తమ దృష్టికి వచ్చిందని, వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులు జనవరి నాటికి పూర్తి చేసి రానున్న వేసవి కాలంలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు ఇప్పటి నుండే తీసుకోవాలన్నారు. గిరిజన విద్యాలయాల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్ధుబాటు చేయాలని, ఎక్కువమంది పిల్లలున్న చోట వారికి సరపడా టీచర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిత్యం గిరిజన ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని సూచించారు. భద్రాచలం కేంద్రంగా నడిచే డయాల్సిస్ సెంటర్ రోగులకు వైద్య సేవలు అందించాలని, పని భారం తగ్గించేందుకు చర్ల ప్రభుత్వాస్పత్రి లో కూడా డయాల్సిస్ సెంటర్ వెంటనే ప్రారంభించాలన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి గింజా కొనాలని, అర్హులైన ప్రతీ రైతుకు బౌనస్ డబ్బులు అందించాలని చెప్పారు. రైతులు మరణిస్తే వారికి ప్రమాద బీమా సొమ్ములు ఆ కుటుంబానికి అందేలా చూడాలని చెప్పారు. పత్తికొనుగోళ్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుని రైతులకు మేలు జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఎంపి పోరికబలరాం నాయక్, ఎంఎల్‌ఏ డా.తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తదితరులు మాట్లాడారు. ముందుగా మంత్రి స్థానిక ఏఎంసి కాలనీలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్లను ఆయన పరిశీలించారు. పూర్తయిన ఇళ్లకు చిన్న చిన్న మరమ్మత్తులు ఉన్నందున వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ జారే ఆదినారాయణ, ఎస్‌పి రోహిత్ రాజ్, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీ నారాయణ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, ఐటిడిఏ ఏపిఓ డేవిడ్ రాజ్, డిడి మణెమ్మ,ఇఇ తానాజీ,జిల్లాలోనివివిధ శాఖలఅధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ సంబురాలు

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** కేరళలో వాయనాడ్ పార్లమెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించడం, జార్ఖండ్‌లో కాంగ్రెస్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మంలో సంబురాలు నిర్వహించారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో విజయోత్సవ సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు మాట్లాడుతూ మొదటిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగ్రేటం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో నిరూపితమైందన్నారు. జార్ఖండ్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క రాజకీయ వ్యూహం, రచన సైతం ఫలించిందన్నారు. ప్రియాంక గాంధీని అత్యధిక మెజార్టీతో గెలిపించిన వాయనాడ్ ప్రజలకు ఖమ్మంజిల్లా కాంగ్రెస్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు.




ఈ కార్యక్రమంలో నాయకులు పుచ్చకాయల వీరభద్రం, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్‌గౌడ్, ముజాహీద్ హుస్సేన్, కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వరరావు, మద్దినేని రమేష్, స్వరూప, బాణాల లక్ష్మ ణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో వేగం పెంచాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు 45625 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చిందని వాటిలో తేమ శాతం, ఇతర నాణ్యతా ప్రమాణాలు ఉన్న 28,847 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 18,542 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేశామన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం నాణ్యతా ప్రమాణాలు పరిశీలించి తేమ శాతం రాగానే కాంటాలు వేసి కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగులు సరఫరా చేసుకున్నప్పుడు నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రాబోయే మూడు వారాలు ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోళ్లు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్‌డివో ఎస్. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ చిందులు దేనికి సంకేతం..?

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే ప్రజాస్వామిక వాదులు, పౌర సంఘాలు, వామపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. దండకారుణ్యంలోని ప్రకృతి సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ మారణహోమంకు పాల్పడుతుందన్న ప్రచారం జోరుగా సాగుతుంది. సంఘ వ్యతిరేక శక్తుల పేర వామపక్షాల తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు వేల మంది పోలీస్ బలగాలతో రకరకాల ఆపరేషన్స్‌ను కొనసాగిస్తుంది. కేంద్రం కనీస మానవత్వాన్ని మరిచి  హతమారుస్తున్నారన్న ఆరోపణల నేపథ్యంలో ఈ చిందులు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ శక్తుల కోసం దండకారుణ్యాన్ని జల్లెడ పడుతుందని, పోలీస్ ఆపరేషన్స్ మొత్తం అమిత్‌షా కనుసన్నల్లోనే జరుగుతున్నాయన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఇదిలా ఉండగా మావోయిస్టులు క్రమేపి దండకారుణ్యంపై పట్టు కోల్పోతున్నారు. రిక్రూట్‌మెంట్ లేకపోవడం, గతంలో మాదిరి స్థానికుల సహకారం లేకపోవడం, వందల సంఖ్యలో ఏర్పాటైన బేస్ క్యాంపులు మావోయిస్టులు బలహీనపడడానికి కారణమవుతుంది. గిరిజనులను నయానో భయానో తమవైపుకు తిప్పుకోవడంలో పోలీస్ బలగాలు సఫలీకృతమవుతున్నాయి.గడిచిన ఐదారు నెలలుగా 200 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. చాలా మంది లొంగిపోతున్నారు. సాయుధ దళాలలో ఆత్మవిశ్వాసం పెంపొందించలేకపోవడం, యువతను తమవైపుకు తిప్పుకోలేకపోవడం మావోయిస్టులు బలహీనపడడానికి కారణమవుతుంది. వ్యూహాలను మార్చుకుంటూ యువతను తమవైపుకు తిప్పుకోలేని ప్రస్తుత స్థితి కొనసాగితే దండకారుణ్యంలో మావోయిస్టులది గత చరిత్రే.

# ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** కేరళ రాష్ట్రం వాయనాడ్ లోక్‌సభ ఉపఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘన విజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వాయనాడ్ ప్రజల తీర్పు అమోఘమన్నారు. మొదటిసారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరంగేట్రం చేసిన ప్రియాంక గాంధీని అక్కడి ప్రజలు అత్యధిక మెజార్టీతో ఘన విజయాన్ని అందించారన్నారు. గాంధీ కుటుంబం పట్ల , నెహ్రూ వారసత్వం పట్ల ప్రజలు ఎంత విధేయతతో ఉన్నారో అర్థమవుతుందన్నారు. వాయనాడ్‌లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. వాయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరుపున మంత్రి తుమ్మల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా కమ్మవారి వనమహోత్సవం

## ఆటపాటలతో సందడి చేసిన చిన్నారులు





**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఏన్కూరు కమ్మజన మహాజన సంఘం ఆధ్వర్యంలో మాదినేని బాబు మామిడి తోటలో శనివారం వన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు ఆటపాటలతో సందడి చేశారు. తొలుత శివుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి వనమహోత్సవం ప్రారంభించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు చిన్నారులు, యువకులు, మమహిళలు ఆటపాటలతో ఉల్లాసంగా మామిడి తోటలో గడిపారు. చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆటపాటల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మధ్యాహ్నం వనంలోనే ఏర్పాటు చేసిన వన భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా  నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, మల్లాది వాసు, కొండబాల కోటేశ్వరరావు, గుత్తా వెంకటేశ్వరరావు, కమ్మ సంఘం అధ్యక్షులు తోట రాధాకృష్ణ, స్వర్ణ నరేంద్రకుమార్, మేడా ధర్మారావు, పొన్నం హరికృష్ణ, తాళ్లూరి అప్పారావు, వేముల రమేష్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, వల్లభనేని వేణుమాధవ్, మాదినేని అశోక్, మాదినేని బాబు, మాదినేని లెనిన్, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి యూనిట్లు గ్రౌండింగ్ చేయాలి

**-లబ్దిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలి**
**-అదనపు కలెక్టర్ పి.శ్రీజ**




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల పురోగతిపై, ధాన్యం కొనుగోలు, ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు మండల స్థాయిలో రెగ్యులర్‌గా సమీక్షించుకోవాలని అనాసక్తితో పనిచేస్తే ఫలితాలు ఉండవని ఆమె తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ క్రింద మంజూరై పెండింగ్‌లో ఉన్న పనులను చేపట్టి త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామ పంచాయతీలో ఆగిపోయిన పనులకు సంబంధించి నివేదికలు తయారు చేసి సమర్పించాలన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సమావేశాలు రెగ్యులర్‌గా జరగాలని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం, ఇందిరా మహిళా డెయిరీ, వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు తదితర అంశాలను చర్చించాలని, బుక్ కీపింగ్ సరిగ్గా నిర్వహించాలని ఆమె తెలిపారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌పై మండలాల వారీగా సమీక్షించారు. ప్రతి మండలంలో ఏపిఎం నెలకు ఎన్ని యూనిట్లు గ్రౌండింగ్ చేస్తున్నారు, నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఎంత తక్కువ అవుతుంది దానికి గల కారణాలను నివేదికలు తయారు చేయాలన్నారు. మండలాలకు కేటాయించిన లక్ష్యాల మేరకు లబ్దిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలని ఆమె తెలిపారు. ప్రతి మండలంలో మీ సేవ కేంద్రాల గ్రౌండింగ్ వచ్చే సమావేశం నాటికి పూర్తి కావాలన్నారు. అనంతరం మండలాల వారీగా ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీ వివరాలు, రైతులకు చేసిన చెల్లింపులు, సన్న రకం ధాన్యం బోనస్ చెల్లింపు, ధాన్యం తరలింపుకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలను అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, అదనపు డిఆర్‌డివో నూరోద్దిన్, శిరీష, డిపిఎంలు, ఏపిఎంలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్వేడియం 2కె 24 వేడుకలు







**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్:** ఖమ్మం రూరల్ మండలంలోని పొన్నెకల్లుపంచాయతీపరిధిలోని శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో 2కె24వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్లు శ్రీవిద్య, సాయిగీతిక ముఖ్య అతిథులుగా హాజరయ్యి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇందులో చక్కని ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ, అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, హెచ్‌ఓడిలు కృష్ణప్రసాద్, శ్రీకుమార్, హరి ప్రసాద్, చిరంజీవి, శ్రీచైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ వర్మ, ఎజిఎం గోపాలకృష్ణ, జిఎం కృష్ణ, రీజనల్ ప్రిన్సిపల్ రత్నాకర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేవిఆర్ ఓసి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** స్థానిక జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్‌లోని ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఐఎన్‌టీయూసి బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ ఉపరితల గని మేనేజర్ నరసింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ అదేశాల మేరకు జేవిఆర్ ఓపెన్ కాస్ట ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందించినట్లు తెలిపారు. సింగరేణి సంస్థకు సత్తుపల్లి గనులు తలమానికమని తెలిపారు. సింగరేణి సంస్థ వార్షిక లక్ష్యంలో జేవిఆర్ ఓసి ఉత్పత్తి లక్ష్యం 12 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తికి ఐఎన్‌టియూసి యూనియన్ యాజమాన్యానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఓసి నుండి ప్రదాన గేటు వరకు సెంటర్ లైటింగ్, డివైడర్‌తో కూడిన డబుల్ అప్రోచ్ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని కోరినట్లు ఆయన తెలిపారు. గని మేనేజర్ నరసింహారావు సానుకూలంగా స్పందించినట్లు క్రాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి సంక్షేమ అధికారి దేవదాస్, ఐఎన్‌టియూసి నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

### డిసెంబర్ 18, 19 తేదీల్లో జరగనున్న

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలో డిసెంబర్ 18, 19 తేదీలలో జరిగే 22 వ సిపిఎం ఖమ్మం జిల్లా మహసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు. శనివారం పట్టణంలోని రావి వీరవెంకయ్య భవనంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశానికి ముఖ్య అతిధిగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు హజరై మాట్లాడుతూ సింగరేని ఏర్పడిన నాటి నుండి నేటి వరకు సత్తుపల్లి మండల ప్రజలను సింగరేణి అధికారులు పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. రెండు, మూడు పంటలు పండే భూములను లాక్కున్న అధికారులు వారికి సరైన న్యాయం చేయ్యలేదన్నారు. సింగరేణి ఎంత వేగంగా గ్రామాలలో విస్తరించిందో అంతేవేగంగా ప్రజలకు రోగాలు కూడా వ్యాపించాయన్నారు. 22వ మహసభలలో రాజమండ్రి రైల్వే లైన్ ప్రారంభించాలని తీర్మానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. 28 సంవత్సరాల అనంతరం సత్తుపల్లి పట్టణంలో జిల్లా మహసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండు రంగారావు, రైతు సంఘం జిల్లా నాయకులు రావుల రాజబాబు, సిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్, ప్రజానాట్య మండలి నాయకులు ఐనంపూడి సనందనరావు, చావా రమేష్‌లు పాల్గొన్నారు.

## హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్‌లో స్మార్ట్‌కిడ్జ్ విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** ముంబాయికి చెందిన ఆర్గనైజేషన్ ఆఫ్ నేషనల్ ఆర్ట్ కాంపిటేషన్ నిర్వహించిన రంగోత్సవ్ సెలబ్రేషన్స్, హ్యాండ్ రైటింగ్, డ్రాయింగ్ పోటీలలో స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల చిన్నారులు ప్రతిభ చూపి మెడల్స్ సాధించినట్లు కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య శనివారం తెలిపారు. నేషనల్ లెవల్ ఆర్ట్ కాంపిటేషన్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపి మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. పాఠశాలకు చెందిన మచ్చా నిరూప అద్భుత ప్రతిభతో బొమ్మలు గీసి మెరిట్, ట్రోఫీ, మెడల్‌ను సాధించిందన్నారు. బట్టు యశ్విని సాయి హ్యాండ్ రైటింగ్ పోటీల్లో మెడల్ సాధించిందన్నారు. పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులు మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. రంగోత్సవ్‌లో మెరిట్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కృష్ణచైతన్య, డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

# మోడల్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి






**-ఐఏఎల్ ఆధ్వర్యంలో ఏఐబిఈ మోడల్ పరీక్ష**
**-హాజరైన 200 మంది న్యాయవాదులు**

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** మోడల్ పరీక్షలను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలని ఐఏఎల్ నాయకులు, సీనియర్ న్యాయవాది పెమ్మసాని పట్టాభి కోరారు. మారుతున్న చట్టాలను అధ్యయనం చేయడం ద్వారా కక్షిదారులకు న్యాయం చేసే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శనివారం ఆలిండియా బార్ ఎగ్జామ్ (ఏఐబిఈ) మోడల్ ప్రవేశ పరీక్షను స్థానిక మానేరు లా కళాశాలలో నిర్వహించారు. మోడల్ ప్రవేశ పరీక్ష ప్రారంభ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో పట్టాభి మాట్లాడుతూ న్యాయవాదులు నిత్యం తమ నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. ఐఏఎల్ నిర్వహించిన మోడల్ ప్రవేశ పరీక్ష ఎంతో దోహద పడుతుందని ఈ పరీక్ష నిర్వహణ ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని ఐఏఎల్ జిల్లా కమిటీకి సూచించారు. ఈనెల 30, డిసెంబర్ ఒకటిన హన్మకొండలో ఐఏఎల్ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని హరిత కాకతీయ హోటల్‌లో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని ఆయన న్యాయవాదులకు పిలుపునిచ్చారు. 200 మందికి పైగా న్యాయవాదులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఐఏఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, ఐఏఎల్ నాయకులు పారుపల్లి అమర్‌చందర్, బాగం మాధవరావు, షేక్ నస్రీన్, మేకల నవీన్‌కుమార్, జివి లక్ష్మి నారాయణ, సతీష్, శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, దామోదర్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు. మోడల్ పరీక్షలను సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, న్యాయవాదులు తొండపు వెంకటేశ్వరరావు, ఐ. వెంకటేశ్వర్లు, బిచ్చాల తిరుమలరావు, మామిడి హన్మంతరావు, గద్దల దిలీప్ , దిలీప్ చౌదరి తదితరులు పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. ఇన్విజిలేటర్లుగా పురుషోత్తం, రమణ, జి. రామారావు, శరత్‌బాబు, మన్మథరావు పాల్గొన్నారు.

## విద్యార్థులను నాణ్యమైన భోజనాన్ని అందించాలి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** విద్యార్థులకు నాణ్యమైన , పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని మండల విద్యాశాఖాధికారి కెవి శైలజలక్ష్మి తెలిపారు. శనివారం ఎంఈవో శైలజలక్ష్మి ఖమ్మం నగరంలోని వేణుగోపాల్ నగర్ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట గది, వంట పాత్రలు, పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు తదితర వాటిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన వర్కర్లకు పలు సూచనలు చేశారు. విద్యార్థులను వివిధ అంశాలలో పరిశీలించి ఎంఈవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో పరిశుభ్రంగా అందించాలని ఆమె తెలిపారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. విద్యార్థుల ప్రగతిని నిరంతరం పరిశీలించాలని ఉపాధ్యాయులకు సూచించారు.పాఠశాల నిర్వహణ పట్ల ఎంఈవో సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కె. హైమావతి, సిఆర్‌పిలు డి. మానస, బాలకృష్ణ, మధ్యాహ్న భోజన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 26న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

## కిసాన్ సంయుక్త మోర్చా కార్మిక సంఘాల పిలుపు



**ప్రజాపక్షం/ఖమ్మం:** కిసాన్ సంయుక్త మోర్చా పిలుపు మేరకు ఈనెల 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని అఖిలపక్ష రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. 2022లో జరిగిన రైతాంగ పోరాటం సందర్భంగా మోడీ ప్రభుత్వం పోరాటానికి తలొగ్గి రైతాంగ న్యాయబద్దమైన డిమాండ్స్‌ను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందని ముఖ్యంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తామని చెప్పిందని కానీ దొడ్డి దారిన ఆ చట్టాలను తీసుకు వచ్చేందుకు తిరిగి ప్రయత్నిస్తుందని సమావేశం ఆరోపించింది. శనివారం రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక అఖిల పక్ష సంయుక్త సమావేశం కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు పంటలకు ఇచ్చిన మద్దతు ధరను అమలు చేయదంలో వైఫల్యం చెందిందని పెట్టుబడి ఆధారంగా మద్దతు ధర నిర్ణయం జరగ లేదని ఆరోపించారు. కార్మికులు అనేక దశాబ్దాల పాటు పోరాడి తెచ్చుకున్న చట్టాలను రద్దు చేసి కార్మికులకు పని భద్రత లేకుండా చేసిందని తెలిపారు. వ్యవసాయ కార్మికుల పరిస్థితి దయనీయంగా మారిందని ఇటువంటి పరిస్థితుల్లో కిసాన్ సంయుక్త మోర్చా పిలుపు మేరకు 26న జరిగే కలెక్టరేట్ ముట్టడిలో పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి నాయకులు కొత్త సీతారాములు, ఎండివై పాషా, నరాల నరేష్ మోహన్ నాయుడు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, టియుసిఐ నాయకులు శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎం. లక్ష్మి నారాయణ, సంగయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

# హిందూత్వం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు..

## సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా



**ప్రజాపక్షం/పెనుబల్లి:** ఈ నెల 26న జరగనున్న సిపిఎం సత్తుపల్లి డివిజన్ మహాసభలు పెనుబల్లిలో జరగనున్నాయని మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. వి.యం బంజర్ లోని సప్తపది ఫంక్షన్ హాల్ లో జరగనున్న మహాసభ నిర్మాణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడనున్న డివిజన్ మహాసభలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం దోహదపడనున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం పెరుగుతోందని, బిజెపి అధికారంలో ప్రజలపై రకరకాల భారాలు మోపి ఎన్నికల ముందు హిందుత్వం పేరుతో ప్రజలను దగా చేసి ఓట్లు ఓట్లు కాజేసి రైతులు కార్మికులు ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు గురి చేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఎల్లవేళలా కృషి చేస్తుందని, భవిష్యత్ కర్తవ్యాలతో మునుముందుకు సాగేందుకు నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నున్న వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు, నల్లమల ప్రతాప్, తడకమళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి





**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ప్రభుత్వ హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించి ప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులు అన్ని కల్పించాలని జిల్లా పర్యాటక శాఖ అధికారి మండల స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి అన్నారు. మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీ తో పాటు బీసీ బాలికల హాస్టల్ ఎస్టీ బాలికలు బాలుర హాస్టల్ లో ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతూ, హాస్టల్లో వారికి అందుతున్న సౌకర్యాలను భోజన సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో కలిసి ఆయన భోజనం చేశారు. అనంతరం వంట సామాగ్రికి అవసరమయ్యే సరుకులను పరిశీలించారు. నిత్యం పిల్లలకు అందుబాటులో ఉంటూ సొంత పిల్లల్లాగా భావించి వారికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సదుపాయాలన్నిటిని అందేలా చూడాలని, ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దని కేజీబీవీ హాస్టల్ స్పెషలాఫీసర్ రమ కుమారికి సూచనలు ఇచ్చారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ నీ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పి.వి రామకృష్ణ, ఎస్ కే సిలార్ సాహెబ్, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణరావు, పంచాయతీరాజ్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహాలలో సౌకర్యాలపై తనిఖీలు



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి కె.రవిబాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రభుత్వ హాస్టల్స్, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను ఆయన తనిఖీలు చేశారు. తొలుత సింగారెడ్డిపాలెం గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. వంట గదులు, భోజనశాలలు, పారిశుద్ధ్యం ను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు సరఫరా ఎలా ఉంది. ఏమైనా అసౌకర్యంగా ఉందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్, ఆధ్యాపకులను, సిబ్బందిని పలు అంశాల పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రాజేశ్వరపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి లోని పలు వసతి గృహాలను పరిశీలించారు. సంక్షేమాధికారులకు పలు సూచనలు.సమస్యల పై నివేదిక ను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ యం.పద్మావతి, వసతి గృహాల సంక్షేమాధికారులు, ఇంచార్జీ ఏఎస్ డబ్ల్యు ఓ రవూఫ్, బాలకృష్ణ, ఓదెలు పాల్గొన్నారు.

# దరావత్ చంద్రుకు సిపిఐ నేతల నివాళి



**ప్రజాపక్షం/ఖమ్మం:** ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు, ఎక్సైజ్ కానిస్టేబుల్ దరావత్ చంద్రుకు సిపిఐ నేతలు నివాళులర్పించారు. చంద్రు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురై మృతి చెందారు. శనివారం చంద్రు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఖమ్మం రూరల్ మండలం నడిమితండాలో ఆయన ఇంటి వద్ద కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశలో చంద్రు ఏఐఎస్ఎఫ్‌లో చురుకైన కార్యకర్తగా, నాయకునిగా పని చేశారన్నారు. తుదిశ్వాస వరకు వామపక్ష భావజాలంతో జీవించాడని ఆయన మరణం అత్యంత దురదృష్టకరమన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఎస్‌కె జానిమియా, చంద్రు కుమారులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**ప్రజాపక్షం-చింతకాని :** జార్ఖండ్ లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించడంతో చింతకాని మండలంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు చింతకానిలో బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. భట్టి విక్రమార్క నేతృత్వంలో తెలంగాణలో అమలు చేసిన పథకాలను జార్ఖండ్ ప్రజలకు వివరించి ఎన్నికల్లో కీలక మలుపు తిప్పి బీజేపీకి వ్యతిరేకంగా పటిష్ట వ్యూహాలు చేపట్టి అధికారంలోకి వచ్చేలా కృషి చేసిన భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు,మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, నాయకులు కన్నెబోయిన గోపి,కొప్పుల గోవిందరావు,పెంట్యాల అప్పారావు,భౌర్లా ప్రసాద్, బండెల నాగార్జున, తోటకూరి హరీష్,సట్టు వెంకటేశ్వర్లు,మజీద్ పాషా,ఓర్సు వీరభద్రం, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం దాచాపురం టు గ్రామ అడ్డా ఆటో కార్మికుల ఏఐటియుసి సమావేశం సిపిఐ పార్టీ కార్యాలయంలో అడ్డా యూనియన్ ఏఐటియుసి సమావేశం యూనియన్ అధ్యక్షులు గంగదేవుల అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షులు సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులు గ్యాస్ ధరల వలన కిరాయిలేక అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆటో కార్మికులకి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళు ప్రభుత్వం ప్రకటించిన మేనిఫెస్టోలో విధంగాప్రతి ఆటో కార్మికునికి నెలకు రూ.12వేలు చొప్పున నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గారపాటి అశోక్, మిట్టపల్లి రాఘవరావు, ఇనపనూరు ముత్తయ్య, తడికమళ్ళ అంజయ్య, ఇనపనూరి వెంకటేశ్వర్లు, తేళ్ళపుట్ట రాంబాబు, హనుమంతరెడ్డి, వెంకన్న, తిరపయ్య, షేక్ షరీఫ్, పుల్లయ్య, గోపి, ఉపేందర్ తదితరులుపాల్గొన్నారు.

# కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పరిశీలన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలంలో జరిగిన కుటుంబ సర్వే సంబంధించి డేటా ఎంట్రీ కార్యక్రమం వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు ప్రారంభమైంది. ఈ డేటా ఎంట్రీకార్యక్రమాన్ని శనివారం మున్సిపాల్ కార్యాలయం నందు తహశీల్దార్ శ్రీనివాసరావు, మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు, ఏఎస్‌వో మీరాబి, మున్సిపాల్ ఆర్ఐ ప్రదీప్‌తో పాటు పలువురు మున్సిపాల్ రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాసరావు, డేటా ఎంట్రీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా డేటా ఎంట్రీ జరగాలని వారు ఆదేశించారు. కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అండ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వేద పాఠశాలలో రుద్రాభిషేకం స్త్రీలకు శ్రీమంతం



**ప్రజాపక్షం/వైరా:** వైరాలోనిశ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం సమీపంలో ఉన్న శ్రీసత్యసాయి వేద పాఠశాల నందు భగవాన్ శ్రీసత్యసాయి బాబా వారి 99వ జన్మదినోత్సవ వేడుకలు సందర్భంగా స్వామి శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, గోసేవ భజన, హారతి, తీర్థప్రసాదం, కేక్ కటింగ్, ఐదుగురు గర్భిణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఐదుగురు నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు, కన్యదారి హనుమాయమ్మ, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జిల్లా కార్యవర్గ సభ్యులు, భజన మండలి కన్వీనర్లు , కార్యవర్గ సభ్యులు, మహిళా సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



**-కుటుంబ స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాల అమలు**
**-అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం పాలేరు నియోజక వర్గం ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి పర్యటించి ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లి గ్రామంలో రూ.30లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సిసి రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో రూ. 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో రూ. 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్‌కార్డ్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇఆర్అండబి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం లక్ష్య సాధనలో అడ్డుకావద్దు

**-దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం**
**-జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన కలెక్టర్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్:** వైకల్యం లక్ష్య సాధనలో అడ్డుకావద్దని ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలన్నారు. డిసెంబర్ మూడు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక సర్దార్ పటేల్ మైదానంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన దివ్యాంగులను పలకరిస్తూ కరచలనం చేస్తూ సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో కలెక్టర్ పాలు పంచుకున్నారు. దివ్యాంగులతో కలిసి క్యారమ్స్ ఆడి వారిని ఉత్సహపరిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధపడతారని ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డుకావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏవిధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, క్రీడల్లో వారు చూపిస్తున్న ప్రతిభ , స్ఫూర్తి అందరికీ ఆదర్శమన్నారు. ఆటల్లో గెలుపొందిన క్రీడాకారులకు డిసెంబర్ మూడున జరిగే కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గర్భిణులకు అవగాహన కల్పించాలి



**జిల్లా వైద్యాధికారి కళావతిబాయి**

**ప్రజాపక్షం/ఏన్కూరు:** గ్రామాల్లో గర్భిణీలకు అవగాహన కల్పించి కాన్పుల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి ఎం.కళావతి బాయి సిబ్బందిని ఆదేశించారు. శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఫార్మసిస్ట్ మందులు ఫిజికల్, ఆన్‌లైన్ సరిగ్గా అయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. పిహెచ్‌సి పరిసరాలను రోగుల గది ఓపి, ఫార్మాసిస్ట్ గదులను పరిశీలించారు. అనంతరం కస్తూరిబా గాంధి బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వంట గదులను, స్టోర్‌రూమ్‌ను తనిఖీ చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి పిల్లలకు హెచ్‌బి పరీక్షలు చేయాలని ఆర్‌బిఎస్‌కె సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆరోగ్యశాఖ అధికారి సీతారాములు, సిడిఐవో డాక్టర్ చందునాయక్, పిహెచ్‌సి వైద్యులు రాములు, మౌనిక, సిహెచ్‌వో శివరాజు, ఫార్మసిస్ట్ దుర్గాప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ ఉప్పెర్ల రమణ తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు వెంటనే పట్టాలు అందించాలి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** శనివారం కిసాన్ సంయుక్త మోర్చా రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలో భారీగా మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం రైతుల కార్మికుల పట్ల నిరంకుశ ధోరణిని అవలంభిస్తుందని అన్నారు. పంట ఖర్చులు పెరుగుతున్న 12 నుంచి 15% కంటే అధికంగా ద్రవ్యోల్బణం పరిస్థితుల్లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేయలని దుస్థితి కొనసాగుతుందన్నారు. రైతుల డిమాండ్ ప్రకారం సీటు ప్లస్ 50 పంటల పెట్టుబడి ఖర్చుకు ఆధారంగా 50% కలిపి మద్దతు ధరలను పెంచడం లేదని, మద్దతు ధరలను నిర్ణయించడం లేదని ఆయన అన్నారు. గతంలో కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా రాజ్యాంగంలోని ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించారని, రాష్ట ప్రభుత్వాల హక్కుగా రావాల్సిన వాటాలను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వాలకు అన్యాయం చేశారన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నాలుగేళ్ల క్రితం వేలాది ట్రాక్టర్లతో లక్షలాది ంది రైతులు ఢిల్లీలో ప్రదర్శన నిర్వహించారని ఆయన గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఇచ్చిన హామీలను పంట రుణమాఫిలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో మాఫీలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల బాగోలును కష్టసుఖాలను దృష్టిలో ఉంచుకొని వారికి రావాల్సిన రుణమాఫిలను, రైతుబందు పోడు రైతులకు పట్టాలు లాంటి ప్రభుత్వ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుల రైతుల పట్ల నిరంకుశ ధోరణిని అవలంభిస్తున్న కారణంగానే సంయుక్త కిసాన్ మోర్చా సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో 26న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కారయక్రమంలో ఏఐటియుసి జిల్లా అద్యక్షులు కంచర్ల జమలయ్య, సలిగంటి శ్రీనివాస, గుమ్మడి నరసయ్య, అన్నవరపు సత్యనారాయణ, భూక్యా రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు దారా శ్రీనివాస్, కోబల్, రవికిరణ్, శ్రీనివాస్, వీరన్న, టియుసిఐ జిల్లా నాయకులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపు యజమాని దివాళా పిటిషన్

**ప్రజాపక్షం/ఖమ్మం లీగల్ :** ఐపిల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. ఇటీవల కాలంలో తాము నష్టపోయామంటూ దివాళా పిటిషన్లు వేస్తున్న జాబితాలో మరొకటి చేరింది. చింతకాని మండలం మత్కేపల్లి గ్రామానికి చెందిన కిరాణ షాపు యజమాని కటికోల రామకృష్ణ ఖమ్మం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో రూ.40.77 లక్షలకు శనివారం దివాళా పిటిషన్ వేశారు. వివరాల్లోకి వెళితే... రామకృష్ణ గత 12 ఏళ్లుగా మత్కేపల్లి గ్రామంలో కిరాణ షాపుతో పత్తి, మిర్చి వ్యాపారం చేసేవాడు. వ్యాపారాభివృద్ధి కోసం 21 మంది బంధువులు, స్నేహితుల వద్ద అధిక వడ్డీలకు రుణాలు తీసుకున్నాడు. అతను కూడా కొంత మందికి అప్పు ఇచ్చాడని సమాచారం. తాను ఇచ్చిన రుణాలు తిరిగి రాకపోవడం, వ్యాపారంలో నష్టం రావడంతో 21 మందిని ప్రతివాదులుగా చేరుస్తూ దివాళా పిటిషన్ దాఖలు చేశారు. న్యాయవాదులు మువ్వా నాగేశ్వరరావు, తెల్లాకుల రమేష్ ద్వారా రామకృష్ణ పిటిషన్ దాఖలు చేశారు.

# ముత్యాల కవచ అలంకరణతో స్వామి, అమ్మవార్ల దర్శనం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం నందు శనివారం ముత్యాల కవచ అలంకారంలో స్వామి, అమ్మ వార్లు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అర్చకులు తెల్లవారుజాము నుండి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభించి పంచామృతాలతో సర్వంగాభిషేకం, సహస్రనామార్చన నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. కార్తీక మాసం శనివారం కావటంతో వేలాది భక్తులు స్వామి వారిని దర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, సోమయ్య, కృష్ణ ప్రసాద్, వేద పండితులు, విజయకృష్ణ, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ




**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని మాటూరు ఉన్నత పాఠశాల ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు హెచ్ఎం చెరుపల్లి శ్రీహరి ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామాగ్రిని అందచేశారు. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నేడు ఖమ్మంలో జరుగనున్న జాతీయ ప్రతిభా పరీక్ష ఎన్ఎంఎంఎస్‌కు హాజరుకానున్న విద్యార్థులకు మధిర తహశీల్దార్ కార్యాలయంలో మండల సహాయ గణాంక అధికారిగా పనిచేస్తున్న డివి.సాయికుమార్ పరీక్ష సామాగ్రి వితరణగా అందించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మంచి ర్యాంకులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం సాయికుమార్‌కు పాఠశాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పరామర్శ



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలంలో ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను మండల కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం మాజీ సర్పంచ్ దోర్నాల ప్రకాశ్ తల్లి దోర్నాల సువార్త దశదిన కార్యక్రమానికి హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాలులర్పించారు. అనంతరం మహాదేవపురం గ్రామానికి చెందిన చింతమాల వెంకటేశ్వర్లు దశదిన కార్యక్రమానికి హాజరై నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, ఎస్సీసెల్ అధ్యక్షులు దారా బాలరాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, కర్నాటి రామారావు, నిడమానూరు వంశీకృష్ణ, సంపసాల రామకృష్ణ, ఆతోని శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ జిల్లా మహాసభను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి:** కొత్తగూడెంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ఈ నెల30న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా హాసభ జరగనుదని, ఈ సభకు రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరవుతారని ఆదివాసి సమస్యలు, ఆదివాసి చట్టాలపై ప్రసంగం అవగాహన కార్యక్రమం ఉంటుందని అన్నారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వివిధ మండలాల నుండి ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని మహిళా నాయకులు విద్యార్థి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కల్తీరామ్‌ప్రసాద్, పాయం లక్ష్మీ నర్సు, ఈసల రాంబాబు, కల్తీ లక్ష్మ ణ్, ఈసం భాస్కర్, కురసం లక్ష్మ ణనర్సు, సూర్నపక మురళి, మాడె రమేష్ తదితరులు పాల్గొన్నారు.